సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 153 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 24 అక్టోబర్ 2025 | పేజీలు : 4



## అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

3లో

# తేరుకునేలోపే కాలిపోయారు..!

## కర్నూల్‌లో ఘోర అగ్ని ప్రమాదం



- ప్రైవేట్ ట్రావెల్ బస్సు దగ్ధం
- 20 మందికిపైగా సజీవ దహనం

**మన చౌరాస్తా, డెస్క్ :** కర్నూలు జిల్లాలో ఘోర అగ్నిప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వి.కావేరి ట్రావెల్స్ బస్సు కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44 పై అగ్ని ప్రమాదానికి గురైంది. శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ ఘటనలో పలువురు సజీవదహనం అయ్యారు. ప్రమాద సమయంలో బస్సులో 39 మంది వరకు ఉన్నట్లు తెలుస్తోంది. 12 మంది వరకు స్వల్ప గాయాలతో బయటపడిగా.. 20 మందికి పైగా దుర్మరణం చెందినట్లు సమాచారం. హైదరాబాద్ నుంచి వెళ్తున్న ఈ బస్సు కర్నూలు నగర శివారులో ఉలిందకొండ సమీపంలోకి రాగానే వెనక నుంచి వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ఆ బైకు బస్సు కిందికి వెళ్లి డిజిల్ ట్యాంకును ఢీకొట్టడంతో మంటలు చెలరేగి బస్సు అంతా వ్యాప్తించాయి. గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకునేలోపే జరుగాల్సిన ఘోరం జరిగిపోయింది. కొందరు హాహాకారాలు చేస్తూ బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు.

### సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి

హైదరాబాద్ నుంచి బెంగుళూరు వెళుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద ఘోర ప్రమాదానికి గురైన సంఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ అధికారులతో మాట్లాడి అవసరమైన సహాయ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధికారులను ఆదేశించారు. ఈ ఘటనలో మరణించిన కుటుంబాలకు తీవ్ర సంతాపం తెలిపారు. బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ లతో మాట్లాడారు. సహాయక చర్యల కోసం హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని చెప్పారు. వెంటనే ఘటనా స్థలానికి వెళ్లాలని గద్వాల్ కలెక్టర్, ఎస్పీలను ఆదేశించారు.



## జీ ప్లస్ వన్ తరహాలో ఇందిరమ్మ ఇండ్లు

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా స్థలం ఉన్న వారికి ప్రభుత్వం నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంచి సడలింపుని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చింది. పట్టణ ప్రాంతాల్లో.. చిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీ+1 పద్ధతిలోనూ నిర్మాణం చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతించిందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 400 చ.అ. నిర్మాణం చేపట్టలేని ప్లాట్లలో జీ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునేందుకు సర్కారు సడలింపు ఇచ్చిందన్నారు. కనీస కార్పెట్ ఏరియా 323 చదరపు అడుగులు ఉండాలని పేర్కొందని, కిచెన్, బాత్‌రూం, టాయిలెట్ కచ్చితంగా ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో రూఫ్ నిర్మించాక రూ.లక్ష, మొదటి అంతస్తు రూఫ్ లెవెల్ వరకు కాలమ్స్ నిర్మించాక మరో రూ.లక్ష, గోడలు నిర్మించిన అనంతరం రూ.2 లక్షలు, నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష నగదును విడుదల చేస్తారన్నారు. ఇప్పటి వరకు జిల్లాకు 5,793 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా.. అందులో 4,950 గ్రౌండింగ్ అయ్యాయని, 2,322 బెస్మెంట్, 833 రూఫ్ లెవల్, 920 స్లాబ్ లెవల్, 25 గృహాలు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి అయ్యయన్నారు. రూ.77 కోట్ల 28 లక్షలు లబ్ధిదారులకు చెల్లించామని కలెక్టర్ వివరించారు.



## రక్తదానం.. మహాదానం

- వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్

3లో

# కుమారస్వామి మృతి పార్టీకి తీరనిలోటు

## డీసీసీ ప్రెసిడెంట్ కొమ్మూరి



**జనగామ, మన చౌరాస్తా :** కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గొల్లపల్లి కుమారస్వామి గౌడ్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం మచ్చుపహాడ్ గ్రామంలో జరిగిన కుమార స్వామి అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొని ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ గొల్లపల్లి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం, ప్రజల పట్ల అపారమైన సేవాభావం కలిగిన నాయకుడని, పార్టీ కోసం, ప్రజల కోసం అహర్నిశలు శ్రమించారని అన్నారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కొమ్మూరి వెంట జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వెంకన్న , మండల, టౌన్ అధ్యక్షులు బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి, లక్ష్మీనారాయణ, యాదగిరి, బ్లాక్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, గంగాం నరసింహ రెడ్డి, కుమారస్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# అన్న ప్రసాద వితరణకు విరాళం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి కొమరవెల్లి మండలంలోని రామ్ సాగర్ గ్రామానికి చెందిన అక్కనపల్లి వాణి ప్రవీణ్ కుమార్ దంపతులు తమవంతు సాయంగా రూ. 1,00,116 లను అందజేశారు. అదేవిధంగా నంగునూరు మండలంలోని ఖానాపూర్ గ్రామానికి చెందిన వంటేరు స్వప్న రాజశేఖర్ రెడ్డి కూడా రూ.1,00,116లను కానుకగా అందజేశారు. వీరికి దేవస్థానం వారు మహారాజ పోషక సభ్యత్వ రసీదును అందించారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు, ప్రధాన అర్చకుడు మహాదేవుని మల్లికార్జున్, స్వానాచారి మల్లయ్య, చిన్న మల్లికార్జున్, అర్చకులు మఠం జగదీశ్వర్, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మీరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోయిన వారికి

# అవార్డ్ పాస్

**వరంగల్, మన చౌరాస్తా :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన గురువారం గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163 జి నిర్మాణంలో భూములు కోల్పోయిన నెక్కొండ మండలంలోని పత్తిపాక, వెంకటాపూర్, నెక్కొండ గ్రామాల రైతులకు అవార్డ్ పాస్ చేసేందుకు ఆర్బిట్రేషన్ నిర్వహించారు. సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ ఉమారాణి, తహసిల్దార్ రాజ్ కుమార్, ఎన్ హెచ్ ఇంజనీరింగ్ అధికారి భూక్య ఈశ్వర్ కలెక్టరేట్ పర్యవేక్షకులు సుజాత , రైతులు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధి హామీపై సామాజిక తనిఖీ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలంలో 20242025 ఆర్థిక ఏడాదిలలో జరిగిన ఉపాధి హామీ పనులపై అధికారులు గురువారం సామాజిక తనిఖీ నిర్వహించారు. జరిగిన పనులకు మొత్తంగా రూ. 5 కోట్లు కూలీల వేతనాలు చెల్లింపులు జరిగినట్టు వెల్లడించారు. ఈ పనులపై జరిగిన ఉన్నతాధికారులు చేసిన బహిరంగ విచారణలో మండలంలోని రెండు పంచాయతీలలో నాటిన మొక్కలు ఎండిపోవడం, మాస్టర్లో తప్పిదాలు ఉండడం, హౌసింగ్ బిల్లులు చెల్లింపులు సరిగా లేకపోవడం, క్యాలిక్యులేషన్ తప్పిదాలు ఉన్నట్టు గుర్తించారు. జరిగిన తప్పిదాలపై రూ.2,78651లను రికవరీ అధికారులు ఆదేశించారు.



# జూబ్లీహిల్స్‌లో ఎర్రబెల్లి ప్రచారం



**హైదరాబాద్, మన చౌరాస్తా :** మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన నాటి నుంచి ఆయన తన టీమ్ తో కలిసి అక్కడే ఉంటున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు బీఆర్ఎస్ పార్టీకి చెందిన పాలకుర్తి నేతలతో కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయన వెంట పాలకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, పార్టీ రాష్ట్ర నేత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఉన్నారు.

# కోతుల బెడద నివారణకు చర్యలు చేపట్టాలి

## సీపీఐ జిల్లా నేత అందె అశోక్




**చేర్యాల, మన చౌరాస్తా :** కోతుల బెడదను శాశ్వతంగా నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. గురువారం చేర్యాల మండల కేంద్రంలోని కార్యకర్తలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో వేల సంఖ్యలో కోతులు విచ్చలవిడిగా విజృంభిస్తూ మనుషులపై దాడులు చేస్తున్నాయని దాడుల్లో ఎంతోమందికి తీవ్ర గాయాలపాలై క్షతగాత్రులుగా మారి చనిపోయిన సంఘటనలు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూరగాయలు, పండ్ల తోటలు, చిరు ధాన్యాలు ధ్వంసం చేస్తూ రైతాంగానికి తీవ్ర నష్టం చేస్తున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు. ఇంటి పైకప్పులు చెడగొట్టి, ఇండ్లలోకి ప్రవేశించి తినుబండారాలు, వడ్డించిన అన్నం సైతం చిందర వందరగా చేస్తూ ఇంట్లో ఉన్న గృహిణులు, చిన్నపిల్లలు, వృద్ధులపై దాడులకు పాల్పడుతూ విధ్వంసం సృష్టిస్తున్నాయని అన్నారు. కోతులను శాశ్వతంగా నివారించేందుకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించి ప్రతి జిల్లాకు రెండు వందల ఎకరాల ప్రభుత్వ ఫారెస్ట్ భూమిని కేటాయించి ప్రహారి గోడ నిర్మించి అందులో కోతులను చేర్పించి పండ్లు, కూరగాయల తోటలు పెంచి ఆహారంగా అందించాలని ఆ దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, కుడిక్యాల బాల్ మోహన్, మల్లం అంజయ్య, ఏఐటీయూసీ నాయకులు పర్వతం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో ఉద్యోగాలకు

# దరఖాస్తు ఆహ్వానం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్, సీనియర్ రెసిడెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానించారు. వాక్ ఇన్ ఇంటర్వ్యూ నవంబర్ 5న చంపక్ హిల్స్ మాత శిశు సంరక్షణ కేంద్రంలో జరుగనుంది. ఆసక్తి గల అభ్యర్థులు ఉదయం 10 నుంచి 11 గంటల మధ్య అసలు సర్టిఫికెట్లతో హాజరుకావాలని ప్రిన్సిపాల్ నాగమణి తెలిపారు. దరఖాస్తులు www.gmc.jangaon.org లో లభ్యమవుతాయని పేర్కొన్నారు.

# రక్తదానం మహా దానం..

## సీపీ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ, మన చౌరాస్తా : రక్తదానం ఎంతో గొప్పదని, ఒక్కరు రక్తదానం చేస్తే మరో ముగ్గురి ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఇవి శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## స్టేషన్‌ఘన్‌పూర్ పీఎస్ను సందర్శించిన సీపీ

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం వెస్ట్ జోన్ పరిధిలోని స్టేషన్‌ఘన్‌పూర్ పోలీస్ స్టేషన్ పాటు ఏసీపీ కార్యాలయాన్ని సందర్శించారు. వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా వెస్ట్ జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన సీపీ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకున్నారు. ఆయన వెంట వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ భీం శర్మ, ఘన్‌పూర్ ఇన్‌స్పెక్టర్ వేణు ఉన్నారు.





## సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

### బీజేపీ జనగామ జిల్లా అధ్యక్షుడు సౌడ రమేశ్

**పాలకుర్తి, మన చౌరాస్తా :** కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేశ్ డిమాండ్ చేశారు. స్థానిక సోమేశ్వర వేడుకల మందిరంలో మండల అధ్యక్షుడు మారం రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి విచ్చేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న బీసీలను మోసం చేస్తూ 42 శాతం రిజర్వేషన్‌ను కేటాయిస్తున్నట్లు శాసనసభలో బిల్లు ప్రవేశపెడితే దానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు తెలియజేసిందన్నారు. అయినప్పటికీ కావాలని హైకోర్టులో కేసు వేయించి దానిని ఆపించారన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లులో ఇతర మతస్థులను తొలగించినట్లయితే పార్లమెంటులో కూడా దీనిని ప్రవేశపెట్టడానికి భారతీయ జనతా పార్టీ సిద్దంగా ఉందని కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక వర్గానికి చెందినటువంటి మతస్థులను మాత్రమే అభివృద్ధి చేసే విధంగా తప్పుడు సర్వేలు చేపించినది అని ఎద్దేవా చేశారు. నిరంజన్ రెడ్డి, వేల్పుల దేవరాజ్ పాల్గొన్నారు.

## పాలకుర్తి అభివృద్ధిపై అధికారులు దృష్టి పెట్టాలి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పనుల పురోగతిని నియోజకవర్గ పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులతో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి సమీక్షించారు. బంజారాహిల్స్ లోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన ఈ సమావేశంలో రహదారి నిర్మాణాలు, సౌకర్యాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థలు, పంచాయతీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై విపులంగా చర్చించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలన్నారు. ఏ పనీ అర్థాంతరంగా ఉండకూడదనీ, ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలి అని ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్ష చేసి, అవసరమైన నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి మరమ్మతులు, బావుల పునరుద్ధరణ, పంచాయతీ భవనాల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ, డీఈ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.





## వడ్ల కొనుగోలు ప్రారంభం

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** మండలంలోని రసూలాబాద్ గ్రామంలో డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు పిఎసిఎస్ మెరుగు కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండి అనేక కార్యక్రమాలు చేపట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా డిసిసి ఉపాధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్, సెక్రటరీ బాలు, రసులాబాద్ గ్రామ అధ్యక్షుడు జనగాం శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు చింతలపర్చరాములు, మెరుగు బాల నర్సయ్య, స్వామి, పెంటయ్య, శంకరయ్య, మల్లం శ్రీనివాస్, యాదయ్య, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఎర్రోళ్ల నరసింహులు, అనబోయిన నరసింహులు, చింతల నరసింహులు, ఎర్రోళ్ల రాజు, ఎండి బహదూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కాంటాలను ప్రారంభించాలి

### రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో

**చేర్యాల, మన చౌరాస్తా :** ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నప్పటికీ నేటికీ కొనుగోలు కాంటాలు ప్రారంభం కాలేదని రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తెచ్చి 15 రోజులైనప్పటికీ ఎప్పుడు కొనుగోలు కాంటాలు ప్రారంభిస్తారని రైతులు ఎదురు చూస్తున్న పరిస్థితి మండల లో ఉంది. మండలంలోని ఆకునూరు గ్రామ ఐకెపి నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రంలో వరి ధాన్యం కుప్పలతో నిండిపోయిందని కొనుగోళ్ళు ప్రారంభం కాకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వెంటనే కొనుగోళ్ళను మొదలుపెట్టి ధాన్యాన్ని తూకాలు వేసి రైతుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి వెంట వెంటనే ధాన్యాన్ని గోదాములకు చేర్చాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొంగరి వెంకట మావో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున మండలంలోని ఆకునూరు గ్రామ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కొంగరి వెంకట మావో మాట్లాడుతూ రైతులు తమ వరి పంటను కోత కోసి అమ్మకానికి సిద్ధం చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పడిగాపులు కాస్తున్నారని 15 రోజులైనా వరి ధాన్యాన్ని కాంటాలు వేసి గోదాములకు తరలించే ప్రయత్నం ప్రభుత్వము, ఐకెపి అధికారులు చేయడం లేదని వెంటనే కొనుగోలు కాంటాలు ప్రారంభించి రైతుల ధాన్యాన్ని గోదాములకు చేర్చాలని ప్రతిరోజు అనుకోకుండా అకాల వర్షాలు కురుస్తూ ఆరబెట్టిన ధాన్యం పాడైపోయే పరిస్థితులు కనబడుతున్నాయని కొనుగోలు కాంటాలు ఆలస్యమైనా కొద్దీ రైతులకు నష్టం జరుగుతున్న పరిస్థితి ఉందని రాష్ట్ర ప్రభుత్వం వర్షాకాలం పండిన వరి ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేస్తామని ప్రకటించినప్పటికీ నేటికీ ఒక్క రైతు ధాన్యాన్ని కూడా కొనుగోలు చేయలేదని కాంటాలు ప్రారంభించనే లేదని వెంటనే కాంటాలు ప్రారంభించి ధాన్యాన్ని గోదాములకు చేర్చాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను ఏకం చేసి పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దొండకాయల సంపత్ ,రమేష్, గోపాల్ రెడ్డి, కడారి రాజయ్య, అనుముల శ్రీనివాస్ రెడ్డి, కడారి సాయిబాబా, బాలవ్వ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ మహానగర అభివృద్ధిని వేగవంతం చేయండి

## రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట్ నారాయణ




**హనుమకొండ, మన చౌరాస్తా :** వరంగల్ జిల్లా మహా నగరం నిర్మాణం వేగంగా పూర్తి చెయ్యాలని ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ డిమాండ్ చేశారు. అబ్బని కుంట తెలంగాణ రైతు భవనంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే వరంగల్ ఉమ్మడి జిల్లాతో పాటు వరంగల్ మహానగరం ఎదిగి రాష్ట్రంలో రెండవ రాజధానిగా ఉత్తర తెలంగాణలో ప్రధానమైన అభివృద్ధి కేంద్రంగా ఎదుగుతుందని ఈ ప్రాంత యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి ఆదాయ కల్పన జరుగుతుందని ప్రజలు ఉద్యమకారులు ఆశించారనీ అన్నారు. రాష్ట్రంలో అనేక జిల్లాలు శరవేగంగా ఎదుగుతూ ఉంటే వరంగల్ ఉమ్మడి జిల్లా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు ఉందని వ్యాపారస్తులు, పారిశ్రామికవేత్తలు అభివృద్ధి కావాలని ఆశించారని అందుకు భిన్నంగా ఉమ్మడి జిల్లా అభివృద్ధి పరంగా మరింత వెనుకబడిపోయిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం ఏర్పడింది గాని వరంగల్ అభివృద్ధి చిన్నాభిన్నమై ముక్కలు చెక్కులై విధ్వంసం చేయబడిందనీ, చరిత్రాత్మకమైన అనేక ఉత్పత్తులు చేస్తూ శిక్షణా మరియు నిర్వహణతో ఖైదీలను జనజీవన స్రవంతిలో సాగించే విధంగా దశాబ్దాల పాటు తీర్చిదిద్దిన వరంగల్ జైలు గత పాలకులు కూలగొట్టి 70 ఎకరాల భూమిని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర తాకట్టుపెట్టి 1200 కోట్ల రూపాయలు అప్పు తెచ్చారని ఈ విషాద ఘట్టం నగర ప్రజలను తీవ్ర ఆందోళనకు గురిచేసిందని, రాష్ట్రం తెచ్చుకుని వరంగల్ ఉమ్మడి జిల్లాను స్వార్థ ప్రయోజనాలకు ముక్కలు చెక్కలు చేశారన్నారు. పద మూడు శతాబ్దాల నుండి కలిసిమెలిసి ఉన్న వరంగల్, హనుమకొండ మరియు ఖాజీపేట్ తో కలిసిన ట్రైసిటీ శిల్పకళలకు చరిత్రాత్మకమైన కట్టడాలకు, వరంగల్ తివాసీలకు తోలు పరిశ్రమలకు, బీడీ పరిశ్రమకు ప్రసిద్ధిగాంచి దేశ విదేశాల ప్రయాణికులకు టూరిస్ట్ సెంటర్ గా ఎదిగిన ఓరుగల్లు నగరాన్ని రెండు జిల్లాలుగా విడదీసి పాలకులు తమ స్వప్రయోజనాలకు అధికార అనధికార, పార్టీ పదవుల కొరకు ప్రజల చైతన్యాన్ని ఐకమత్యాన్ని విధ్వంసం చేసే ఈ ప్రాంత ప్రజల రాజకీయ చైతన్యాన్ని నిర్వీర్యం చేస్తూ కుటుంబ నీరంకుశ పాలన కొనసాగింపు కొరకు ముక్కలు చేశారని ప్రముఖ సామాజికవేత్త తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వేదిక కోఆర్డినేటర్ సోమ రామమూర్తి దుయ్యబట్టారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ఎదుగు బొదుగు లేకుండా స్థానికులకు ఎలాంటి ఉపాధి అవకాశాలు కల్పించకుండా నిలిచిపోయిందనీ, మూడు దశాబ్దాల క్రితం ప్రకటించిన హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడారు ఊసే లేదనీ అశాస్త్రీయంగా వరంగల్ హనుమకొండ జిల్లాలుగా విభజించబడిన ట్రైసిటీని తిరిగి ఒకే వరంగల్ జిల్లాగా ప్రకటించాలని ప్రజలు కోరుతున్నారని ప్రభుత్వం, జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు నాయకులు ఇక ఏమాత్రం తత్సారం చేయకుండా ఒకే వరంగల్ జిల్లా గా ప్రకటించాలని వ్యవసాయదారిత పరిశ్రమల అభివృద్ధి కి చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ మన రాష్ట్ర జిల్లా నాయకులను అభ్యర్థించారు. జైలు కూలగొట్టడం వలన ఉత్తర తెలంగాణ ఖైదీలకు రిమాండ్ ఖైదీలకు వారి కుటుంబ సభ్యులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయని ఇక ఏమాత్రం తత్సారం చేయకుండా జైలు నిర్మాణం ప్రారంభించాలని, ఎయిర్ పోర్టు ప్రాజెక్టు త్వరితగతిన అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, ఉపాధ్యక్షులు ఊరటి అంశాల్ రెడ్డి, ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ గడ్డం శరత్ వరంగల్ జిల్లా కార్యదర్శి, సంఘ జిల్లా కమిటీ సభ్యులు బొల్లు ఎల్లయ్య ఇంకా ఇతరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.




# స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి

**దేవరుప్పుల, మన చౌరాస్తా :** స్థానిక ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా సోషల్ మీడియా కోఆర్డినేటర్లు పనిచేయాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి సూచించారు. గురువారం దేవరుప్పుల, రాయపర్తి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్లతో ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లో వివరించి, రానున్న స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలన్నారు. సోషల్ మీడియా మాధ్యమాలలో వస్తున్న అసత్య ప్రచారాలు ఎండగట్టాలని, ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల వివరించాలన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వ పథకాల వివరించాలన్నారు, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిజమైన లబ్దిదారులకే పథకాలు అందిస్తుందని, ఎన్నికలు ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అని ధీమా వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు నల్లా శ్రీరామ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు గృహలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

**హనుమకొండ, మన చౌరాస్తా :** తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ పరిధిలోని శిశు గృహలో ఒప్పంద ప్రాతిపదికన నర్స్, చౌకిదార్ ఉద్యోగాల నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె.జయంతి తెలిపారు. అర్హత, అనుభవం, వయసు, తదితర పూర్తి వివరాలకు హనుమకొండ సుబేదారిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్), జీ1, జీ2 బ్లాక్ లో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను సంబంధిత ధ్రువ పత్రాలు జత చేసి ఈనెల 24 నుంచి 31వ తేదీ లోపు కార్యాలయంలో సమర్పించాలన్నారు. అర్హులైన మహిళా అభ్యర్థులను మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని, నర్సు ఉద్యోగానికి రూ.11,916, చౌకిదార్ కు రూ. 7,944ల వేతనం చెల్లించడం జరుగుతుందని తెలిపారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

**హనుమకొండ, మన చౌరాస్తా :** గంజాయి అమ్ముతున్న బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని వరంగల్ జిల్లా గీసుగొండ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. గీసుకొండ ఎస్సై కే.కుమార్ తన సిబ్బందితో ధర్మారం ఏరియాలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో బీహార్ రాష్ట్రానికి చెందిన మోహన్ కుమార్ పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నిస్తుండగా పట్టుకున్నారు. అతడి చేతిలో ఉన్న కవర్‌ను పరిశీలించి చూడగా అందులో ఎండు గంజాయి దొరికింది. వెంటనే గీసిగొండ ఎస్సై ఇద్దరు పంచుల సమక్షంలో అట్టి వ్యక్తిని విచారించి, పంచనామా నిర్వహించి అట్టి వ్యక్తి నుండి 40 గ్రాముల ఎండు గంజాయిని, ఒక మొబైల్ ఫోను సీజ్ చేసి, తదుపరి చర్య నిమిత్తం ఎస్‌హెచ్‌వోకు దరఖాస్తు ఇచ్చారు. ఈ మేరకు గీసుగొండ సిఐ డి.విశ్వేశ్వర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.






# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటిన రాంచరణ్

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా పెంబర్తి మహాత్మా జ్యోతిబా పూలె గురుకులానికి చెందిన కాలేరు రాంచరణ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యంత ప్రతిభ చాటి ద్వితీయ బహుమతి సాధించాడని ప్రిన్సిపాల్ డి.చంద్రమౌళి తెలిపారు. రాంచరణ్ ఇటీవల సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో జరిగిన అండర్ 17 రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున పాల్గొన్నాడు. ఆటలో అత్యంత ప్రతిభ చాటి ద్వితీయ బహుమతి పొందిన రాంచరణ్‌ను ప్రిన్సిపాల్‌తో పాటు టీచర్లు, స్థానికులు అభినందించారు.